తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల

ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్

మహబూబాబాద్

సోమవారం

21 అక్టోబర్ 2024

పేజీలు : 08




# ఒత్తిడి దశగా టీనేజ్

- బుడిబుడి అడుగులు దాటి తప్పటడుగులు
- కన్నవారి కంటే స్నేహితులే ప్రాణం
- పిల్లల కౌమార దశలో తల్లిదండ్రుల ఆందోళన మొదలు



**బోథ్, అక్టోబర్ 20 (జనంసాక్షి) :** పిల్లలు పెరుగుతుంటే ఏ తల్లిదండ్రులకు చెప్పలేని ఆనందం. చూస్తుండగానే పెద్దయ్యారని మురిసిపోతుంటారు. బుడిబుడి అడుగులు దాటి తప్పటడుగులు వేసే సమయం రానే వస్తుంది. కన్నవారి కంటే స్నేహితులే ఎక్కువ అవుతారు. ఈ వయసునే కౌమార దశ (టీనేజ్) అంటారు. ఇక్కడే తల్లిదండ్రుల ఆందోళన మొదలవుతుంది. ఎందుకంటే ఇది ప్రతిఒక్కరి జీవితంలో కీలకమైన దశ. అంతేకాదు పెడదోవ పట్టేది, దురలవాట్లకు చేరువయ్యేది ఈ వయస్సులోనే.

### చెడుదారికి ఇవే కారణాలు..

ఈ దశలో ఉద్వేగాలను, ఆవేశం నియంత్రించుకోలేక పోవడం, హార్మోన్స్ ప్రభావం కూడా ఎక్కువగా ఉంటుంది. దీంతోపాటు తల్లిదండ్రుల పర్యవేక్షణ కొరవడటం, పిల్లలను ఇష్టారీతిన వదిలేయడం లాంటివి ఉంటాయి. సామాజిక మాధ్యమాల్లో ఎక్కువ సమయం గడపడం ప్రమాదమని తెలుసుకోలేక పోతున్నారు. చెడు అలవాట్లను ఫ్యాషన్‌గా భావించే తరుణం ఇది. అందుకే మద్యం, మత్తు, ధూమపానంతో పాటు ఇతర అలవాట్లను ఇష్టపడతారు. ప్రేమ, ఆకర్షణకు తేడా తెలుసుకోలేకపోవడం, దీంతో ప్రేమను ఆమోదించడం లేదని అర్ధంతరంగా చాలించడం వంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి..

### కౌన్సెలింగే మార్గం..

సరైన మార్గదర్శకత్వం గలవారు ఎక్కువ మంది విజయాలు సాధిస్తారు. టీనేజ్ దశలో ఉత్తమ మార్గదర్శకత్వం అవసరం. విద్యార్థి అభిరుచికి విలువనివ్వాలి. తల్లిదండ్రులకు అవగాహన లేకుంటే నిపుణుల మార్గదర్శకంలో నడిపించాలి. వారిపై కోపం చేయడం, గృహ నిర్బంధం చేయడం, శిక్షించడం కాకుండా సరైన కౌన్సెలింగ్‌తో దారిలోకి తీసుకొస్తే వారి ఆలోచనల్లో మార్పులు వస్తాయి. బాలబాలికలకు సమానమైన విలువ ఇవ్వాలి.

### ఒత్తిడికి గురయ్యే వయస్సు..

సాధారణంగా 13 నుంచి19 ఏళ్ల మిగతా 2లో..

### తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం



తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలి,వాహనాలు డబ్బులు అందుబాటులో ఉంచి మితిమీరిన స్వేచ్ఛ ఇవ్వకుండా చూడాలి చదువులు, మార్కులు, ర్యాంకుల గోల కాకుండా అనుకూల వాతావరణంలో చదివే అవకాశం ఇవ్వాలి పిల్లలు అభిరుచులు ఇష్టాలు తెల్సుకుని అందులో ప్రోత్సహిం చాలి వారితో స్నేహపూర్వకంగా మెలగాలి ప్రేమగా మాట్లాడాలి వారికి మంచి జీవి తం అందించేందుకు తల్లిదండ్రులు ప్రయత్నించాలి. ఒత్తడికి గురి కాకుండా వారికి సమస్యలను పంచుకునేలా పెంచాలి

– రమణ గౌడ్ గోడిసెల
(మోటివేషనల్ స్పీకర్)



# కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

- ఎమ్మెల్యే కోవా లక్ష్మి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 20 (జనంసాక్షి):** రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని ఎమ్మెల్యే కోవా లక్ష్మి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద రహదారిపై అన్నదాతలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కోవలక్ష్మి రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా కోవలక్ష్మి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి అరకొరగా రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ప్రతి ఎకరానికి రైతు భరోసా పథకం కింద 15 వేల రూపాయలు వ్యవసాయానికి పెట్టుబడి సాయం అందజేస్తామని ఇప్పుడు ఖరీఫ్ సీజన్ కి ఇవ్వడం కుదరదని మిగతా 2లో..




# విప్లవ సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మిద్దాం

- నర్సంపేటలో అరుణోదయ కళాకారులు భారీ ప్రదర్శన

**నర్సంపేట అక్టోబర్ 19 ( జనం సాక్షి) :** సామ్రాజ్యవాద ,పెట్టుబడి దారి ,భూస్వామ్య సంస్కృతికి వ్యతిరేకంగా విప్లవ సంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించాలని, కౌన్సిల్ లో జరిగిన బహిరంగ సభలో వక్తలు పిలుపునిచ్చారు. నర్సంపేట పట్టణంలోని రాయల రమేష్ నగర్ లో సిటిజన్ క్లబ్ లో అరుణోదయ సంస్కృతిక సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సంఘ అధ్యక్షులు పి వేణు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కే గోవర్ధన్ అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు నాగన్న ఆంధ్రప్రదేశ్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి జాలన్న ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ జగదీష్ ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య ప్రముఖ కవి రచయిత యోచన పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి అనురాధ అరుణోదయ నాయకులు తారాచంద్ శ్రీశైలం టి పి టి ఎఫ్ జిల్లా నాయకులు, మహమ్మద్ అలీ, న్యూ డెమోక్రసీ నాయకులు బండి కోటేశ్వరరావు ఎమ్మార్పీఎస్ నాయకులు కల్లపెల్లి ప్రణయ్ మాదిగ తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు సామ్రాతి మల్లేశం పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క పిడిఎస్యు నాయకులు గుర్రం అజయ్ లు ప్రసంగించారు. మిగతా 2లో..

# అవెన్యూ ప్లాంటేషన్ కోసం ఫారెస్ట్ అధికారుల తవ్వకాలు





- తవ్వకాలాల్లో మిషన్ భగీరథ పైపులు ధ్వంసం
- నీటి కోసం అవస్థలు పడుతున్న గ్రామస్తులు

**మరిపెడ అక్టోబర్ 20 (జనంసాక్షి) :** మరిపెడ మండలం వీరారం గ్రామానికి మూడు రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు సరఫరా కాకపోవడంతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు. అవెన్యూ ప్లాంటేషన్ కోసం ఫారెస్ట్ అధికారులు గ్రామ ప్రధాన రహదారికి ఇరువైపులా గుంతలతో తొవ్విస్తున్నారు. జెసిబి ద్వారా ఇష్టానుసారంగా గుంతలు తీస్తుండడంతో మిషన్ భగీరథ పైపులైను ధ్వంసం అయ్యాయి. దీంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జూన్, జూలై నెలల్లో నాటవలసిన మొక్కలను సమయంగానీ సమయం అక్టోబర్ నెలలో నాటుతుండడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మిషన్ భగీరథ అధికారుల సమక్షంలో పైప్ లైన్ గుర్తించి జాగ్రత్తగా గుంతలతోవాల్సింది. కానీ ఇస్తానుసారంగా జెసిబి ద్వారా గుంతలు తవ్వుతుండడంతో పైపు లైన్ ధ్వంసమై వీరారం, తుమ్మల చెరువు తండా తదితర గ్రామాలకు నేటి సరఫరా కావడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీటీ సరఫరా అంతరాయం లేకుండా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలవుతున్నాయి

● కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్



పర్వతగిరి, అక్టోబర్ 20,(జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ లు అమలు చేస్తోందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీ అమలు చేస్తూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తామని శ్రీనివాస్ నాయక్ అన్నారు.టీఆర్ఎస్ సన్నాసులు కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే కార్యక్రమం మొదలుపెట్టారు నేను సవాల్ చేస్తా ఉన్న పది సంవత్సరాల మీ కాలంలో ఏ ఒక్క రైతుకు లక్ష రూపాయలు రుణమాఫీ గాని,రైతుకు ఏమన్నా చేశారా అని శ్రీనివాస్ నాయక్ అన్నారు.ఈ భారత దేశంలో ప్రజా ప్రభుత్వంలో రైతులను ఆదుకున్న ప్రభుత్వం ఉన్నదంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని శ్రీనివాస్ నాయక్ అన్నారు.ఈ టీఆర్ఎస్,బిఆర్ఎస్ నాయకులకు పని పాట లేక మళ్ళీ అమాయక ప్రజలను ఏదో మోసం చేయడానికి ధర్నాలు చేపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీ పథకాలు మేనిఫెస్టో లో పెట్టినమో ప్రజలు ఆరు గ్యారెంటీ ఇచ్చి తీరుతామన్నారు. రాబోయే రోజుల్లో కూడా రైతన్నలకు రెండు లక్షల లోపు రుణమాఫీ కూడా చేస్తాం,సన్న ఒడ్లకు మద్దతుగా 500 రూపాయలు బోనస్గా ముఖ్యమంత్రి పెద్దలు రేవంత్ రెడ్డి ప్రకటించారు.ఇచ్చిన మాట తప్పకుండా పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సునీల్ రావు,సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు,ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్,టౌన్ అధ్యక్షులు కుసుం రామచందర్, మూడెత్తుల తండ గ్రామ పార్టీ అధ్యక్షుడు యాకూబ్ నాయక్,మైనార్టీ సెల్ నాయకులు,పర్వతగిరి బూత్ కన్వీనర్ పోకల శంకర్, జంగ సాంబయ్య,దారం పూర్ణచందర్,ఎస్సీ సెల్ నాయకులు బోట్ల వీరస్వామి, వెంకటేశ్వర్లు, కుమారస్వామి,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదిత్య హైస్కూల్లో ఎస్జీఎఫ్ కరాటే పోటీలు





భైంసా అక్టోబర్ 20 జనం సాక్షి : నిర్మల్ జిల్లా ముధోల్లోని తానూర్ వాగ్దేవి పాఠశాల విద్యార్థులు జిల్లా ఎస్ జి ఎఫ్ జోనల్ లెవెల్ కరాటే కాంపిటీషన్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా నర్సాపూర్ ఆదిత్య హై స్కూల్ లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్ జి ఎఫ్ జోనల్ లెవెల్ కరాటే కాంపిటీషన్స్ నిర్వహించడం జరిగింది అందులో మన వాగ్దేవి పాఠశాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. హెచ్ అరుషి (అండర్ 14)-22 కేజీల విభాగంలో పాల్గొని రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికవ్వడం జరిగింది మరియు పి .చైతన్య (అండర్ 14) 56 కేజీల విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. క్రీడాకారులను పాఠశాల ప్రిన్సిపల్ పి అరవింద్ రెడ్డి డైరెక్టర్ అవినాష్ కరాటే కోచ్ శ్రీరాముల సాయి కృష్ణ, ఎల్. రాజశ్రీ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## హత్తినిలో ఉచిత వైద్య శిబిరం



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) : దహెగాం మండలం లోని హత్తిని గ్రామంలో ఆదివారం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. కాగజ్ నగర్ పట్టణంలోని ఇషా హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 150 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జనరల్ ఫిజీషియన్ లక్ష్మీ ప్రసాద్, స్త్రీల వైద్య నిపుణురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ కమిటీ ఎన్నిక

బోథ్ అక్టోబర్ 20(జనంసాక్షి) : బోథ్ పట్టణ శ్రీ శివ భక్త మార్కండేయ ఆలయ కమిటీ ని ఆదివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఆలయ కమిటీ అధ్యక్షుడు గా సిరిపురం చంద్ర మోహన్, ప్రధాన కార్యదర్శిగా బైరి రవి కోశాధికారిగా ఆడెపు ప్రసాద్ సభ్యులు గా కటకం నగేష్ తడక పోశెట్టి, గంగుల రవి, దాసరి గంగయ్య , కడేర్ల గణేష్, కట్కం రాజేంద్రప్రసాద్, పెంట నరేందర్ ను ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తామని తెలిపారు.

## ఎంబీబీఎస్ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేత

రాయపర్తి,అక్టోబర్ 20(జనంసాక్షి): మండలంలోని బురాన్ పల్లి గ్రామానికి చెందిన బాలే రమ్య ఇటీవల ఎంబీబీఎస్ సీట్ సాధించగా ఆమెకు మార్గదర్శి యూత్ అసోసియేషన్ సభ్యుల తరపున 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్గదర్శి యూత్ అసోసియేషన్ సభ్యులు కార్దురి రత్నాకర్ రెడ్డి,సునీల్,రాజు కుమార్,మహంకాళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## రాముడిపై ప్రమాణం చేసావు
# రైతు భరోసా ఎక్కడ?



బోథ్ అక్టోబర్ 20(జనంసాక్షి) : రైతు భరోసా ఇస్తాం,వడ్లకు ఐదు వందలు బోనస్ ఇస్తాం,రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అని అసెంబ్లీ ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మభ్యపెడుతున్నారని బోథ్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు నాయకులు ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ వానాకాలం పంట సీజన్లో రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధును ప్రభుత్వం ఎగ్గొటింది అని వాన కాలం పంటకు రైతుభరోస ఇవ్వలేమని మంత్రి చెప్పడం అంటే మోసం చేయడమేనని మండిపడ్డారు వెంటనే క్షమాపణ చెప్పి రైతులకు రైతు భరోసా ఇవ్వాలన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ను గెలిపిస్తే రైతు బంధు ఇవ్వరు అని మాజీ సిఎం కేసీఆర్ ముందే చెప్పారన్నారు. ఇప్పుడు సిఎం రేవంత్ రెడ్డి నిజం చేశారన్నారు.రైతు బంధును పూర్తిగా ఎగ్గొట్టి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందినన్నారు.ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని రుణమాఫీ చేసే వరకు,రైతు భరోసా ఇచ్చే వరకు ప్రభుత్వాన్ని వదిలేది లేదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, రుక్మాన్ సింగ్, తాహిర్ బిన్,శ్రీధర్ రెడ్డి,రమణ గౌడ్, సుభాష్,ఎలుక రాజు, సురేందర్, నరేందర్, సత్యనారాయణ, సోమన్న, రాజేందర్, చిన్నయ, సుదీర్ రెడ్డి,వినయ రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విప్లవ సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మిద్దాం

విప్లవ సాంస్కృతిక ఉద్యమం కొరకు పోరాడి అమరులైన అందరికీ జోహార్లు తెలిపారు.దేశంలో పెరుగుతున్న హిందూ బ్రాహ్మణీయ ఫాసిస్టు భూస్వామ్య సంస్కృతి హెచ్చరిల్లుతోందని దీనికి ప్రత్యామ్నాయంగా శ్రామిక వర్గ సంస్కృతి సాహిత్యం కళలు సాంస్కృతిక ఉద్యమాలు నిర్మాణం చేయడమే మన ముందున్న కర్తవ్యం అని వక్తలు అభిప్రాయపడ్డారు . గాయకులు ఆలపించిన విప్లవ గీతాలు నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి. సభకు ముందుగా నర్సంపేట బస్టాండు సెంటర్ నుండి అంగడి సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు వందలాది మంది అరుణోదయ కళాకారులు గొంగడి లు వేసుకొని డప్పు వాయిద్యాలతో కోలాటాలు వేస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు ఇంకా ఈ కార్యక్రమంలో, గంగుల దయాకర్ రాచర్ల బాలరాజు గట్టి కృష్ణ తిరుపతి పాణి పాల్గొన్నారు.

## ఒత్తిడి దశగా టీనేజ్

వయస్సును టీనేజ్ అంటారు. శరీరంలో మార్పులు, ఆలోచనల్లో వేగం.. నడక మారుతుంది. ప్రత్యేక అభిరుచులు ఏర్పడతాయి. విరోధ స్వభావం పెరుగుతుంది. తల్లిదండ్రులపై నిరసన భావాలు వ్యక్తం చేస్తుంటారు. ఒంటరిగా గడపడం.. విందులు, వినోదాలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. అందుకే టీనేజ్ను ఒత్తిడి దశగా మానసిక శాస్త్రవేత్తలు పేర్కొంటారు.

**ఇలా చేస్తే.. ప్రతిభా కెరటాలే**

పిల్లలకు ఉత్తమ ఆలోచనలు కలిగే వాతావరణం ఇంట్లోనే సృష్టించాలి. దీంతో వారిని చెడు మార్గంలోకి వెళ్లకుండా నియంత్రించవచ్చు. మనం ఎలా ఆలోచిస్తామో అలానే తయారవుతాం. వారికి అన్నింటికంటే పర్సనాలిటీ గొప్పది. మంచి ఆలోచన దృక్పథంతో అలవడుతుంది.

## ఆర్ఎస్పి అరెస్టుపై బిఆర్ఎస్ నాయకుల ఆందోళన

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ( జనం సాక్షి) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఆదివారం బిఆర్ఎస్ నాయకులు ఆందోళన చేశారు. శనివారం హైదరాబాదులో గ్రూప్ -1 అభ్యర్థులకు మద్దతుగా ఆందోళన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొనగ పోలీసులు అన్యాయంగా తమ నాయకుడిని అక్రమంగా అరెస్టులు చేయడానికి వారు ఖండించారు. అలాగే ప్రభుత్వం వెంటనే రైతులకు రైతు భరోసా పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీసీని కలిసిన సర్దార్ వినోద్కుమార్



భైంసా, అక్టోబర్ 20 (జనంసాక్షి) : బాసర ట్రిపుల్ ఐటీ ఇంచార్జి వీసిగా నియమితులైన జీవన్ టీయూ సీనియర్ ప్రొఫెసర్ గోవర్ధన్ కు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెనుక బడ్డ ప్రాంతం అయిన ముధోల్ నియోజక వర్గంలోని బాసరలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎన్నో ఆశలతో, ఆకాంక్షలతో ఏర్పాటు చేస్తే కేసిఆర్ పదేళ్ల పాలనలో ప్రభుత్వ యూనివర్శిటీలను ధ్వంసం చేశారని నేటి ప్రజా పాలనలో బాసర ట్రిపుల్ ఐటీ సంపూర్ణ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒయు విద్యార్థి జేఏసీ నేతలు సర్దార్ వినోద్ కుమార్,సూర్యగంటి రంజిత్ కుమార్, ప్రవీణ్ రావు,నరహరి గౌడ్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు పరచకుంటే భవిష్యత్తులో రైతుల గుణపాఠం చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ హైమద్, మాజీ సర్పంచ్ మార్సుకోల సరస్వతి, భీమేష్, శ్రీనివాస్, కిష్టయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జాబోరే రవీందర్, నాయకులు కుమార్, బలరాం, మల్లేష్, ఉమా రైతులు, పాల్గొన్నారు.

# 6 గ్యారంటీల హామీ ఏమాయే?

- **నిరసనలు, రాస్తారోకోలతో .. బీఆర్ఎస్ నేతల నిలదీత**

**కాటారం, అక్టోబర్ 20 (జనం సాక్షి) :** ఎన్నికల ముందు ఆరు గారంటీల హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు తీరును మరిచి అడ్డగోలుగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రమైన గారేపల్లి లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా కార్యక్రమం నిర్వహించినట్లు మండల బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి జోడు శ్రీనివాస్ తెలిపారు. కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు ఊర వెంకటేశ్వరరావు, మందల లక్ష్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్, మంథని నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షుడు పంతకాని సదువలి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండ గొర్ల వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 20(జనంసాక్షి) :** ములుగు నియోజక వర్గంలోని వెంకటాపూర్ మండలాల్లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి ఆద్వర్యంలో ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో ములుగు,మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్, మాజీ జెడ్పిటిసి గై రుద్రమదేవి అశోక్, వెంకటాపూర్ పిఎసిఎస్ చైర్మన్ కాసర్ల కుమార్, వెంకటాపూర్ పట్టణ అధ్యక్షులు నర్ర భద్రయ్య, కో ఆప్షన్ మాజీ సభ్యులు జహీర్ భాష మహమ్మద్, మాజీ సర్పంచ్లు, రైతులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఏటూరునాగారం, అక్టోబర్ 20(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి సీనియర్ నాయకుడు తుమ్మ మల్లారెడ్డి, సప్పిడి రామ్ నరసయ్య, పిఎసిఎస్ చైర్మన్ కూనూర్ అశోక్ గౌడ్, ధనపునని కిరణ్, మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, తాడూరి రఘు, దొడ్డ కృష్ణ, కుమ్మరి చంద్రబాబు, అల్లి శ్రీనివాస్, దేవులపల్లి సమ్మయ్య, జాడి బోజారావు, కొండాయి చిన్ని, ఎస్సీ సెల్ అధ్యక్షులు వావిలాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

**రఘునాథ్ పల్లి, అక్టోబర్ 20 (జనం సాక్షి) :** స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకోలు నిరసన కార్యక్రమాలు నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో భాగంగా , స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో రఘునాథ్ పల్లి మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమంలో పాల్గొని సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రైతాంగాన్ని మోసం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు తక్షణమే రైతాంగానికి క్షమాపణ చెప్పి, వారి వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ, తక్షణమే వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారాల రమేష్ బానోదు శారద ఎర్రోళ్ల కుమార్ గూడ కిరణ్ కావటి రాజయ్య రాస మల్ల కొమురయ్య ముసపట్ల విజయ్ పెద్దగోని రాజు, కుర్ర రాజేందర్ దుర్గ ప్రసాద్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతి నిధులు, పార్టీ శ్రేణులు,మహిళలు, యువకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు..





**కొత్తగూడ అక్టోబర్ 20 జనంసాక్షి :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, మండల అధికార ప్రతినిది నెహ్రూ నాయక్.మాజీ ఎంపీపీ దారం స్వామి.మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ సంతోషరాణి వెంకటేష్, నానుబోతుల స్వప్న లింగన్న తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల అక్టోబర్ 20 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, కుంభం క్రాంతి కుమార్ యూత్ అధ్యక్షులు తౌటం నవీన్ ఉపాధ్యక్షులు కత్రీవుల కుమార్ ప్రధాన కార్యదర్శి ఎరుకొండ రాజేందర్ గౌడ్ నాయకులు మడికొండ రవీందర్ రావు మహిళా అధ్యక్షురాలు ఈర్ల మల్లక్క ఏరుకొండ రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలపై దాడులు, దొంగతనాలు సరైనవికావు..

- **బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోస్లే మోహన్ రావు పటేల్**



**భైంసా. అక్టోబర్ 20 (జనంసాక్షి) :** ఆలయాలపై దాడులు, దొంగతనాలు జరగడం సరైన పద్ధతి కాదని అట్టి చర్యలకు పాల్పడుతున్న వారిపై నిఘాపెంచి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రావ్ పటేల్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన వైఫల్యాల మూలంగా హిందూ ఆలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసాలు, దొంగతనాలు నిత్యకృత్యంగా మారిపోతున్నాయని ఆరోపించారు. ఆదివారం భైంసాలోని నర్సింహా స్వామి ఆలయంలో జరిగిన చోరి ఘటనపై స్పందిస్తూ మాట్లాడారు. నర్సింహా స్వామి ఆలయంలో చోరికి పాల్పడిన దొంగలను పట్టుకొని కఠినంగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలను చేపడుతామని వెల్లడించారు.

## ఎన్ఎస్ఆర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరం




**భూపాలపల్లి, అక్టోబర్ 20, (జనం సాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన లో ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ వారు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు, వైద్య పరీక్షలు చేయించుకున్నారు, అనంతరం మాట్లాడుతూ ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని పట్టణ ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ఉపయోగకరమని అన్నారు. వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల రుణాలు మాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే

**మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి**



**పరకాల రూరల్ అక్టోబర్ 20 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయి ఉన్న రైతుల రుణాలను మాఫీ చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిందని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం బడా బాబులకు, తమ నాయకుల స్వార్థం కోసం రైతుల దగ్గర నుండి భూమిని లాక్కొని వారిని కష్టాల పాలు చేసిందని విమర్శించారు. సీజన్లో రైతులకు గిట్టుబాటు ధర కోసం సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని గుర్తు చేశారు. నిరంతరం రైతు సంక్షేమం కోసం పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని తెలిపారు.



## బస్సు సౌకర్యం కల్పించాలి

**బచ్చన్నపేట( జనం సాక్షి) :** బచ్చన్నపేట మండలం గంగపురం నాగిరెడ్డిపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు గంగాపురం సిపిఎం గ్రామ శాఖ మహాసభల సందర్భంగా పిట్టల పురుషోత్తం జెండా ఎగరవేయడం జరిగింది ఈ మహాసభకు ఇండ్ల రాములు అధ్యక్షతన వహించగా బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ జనగామ గంగాపురం నాగిరెడ్డిపల్లి గ్రామాల మీదుగా చేర్యాల వరకు తిరిగి చేర్యాల నుండి గంగాపురం జనగామ వరకు బస్సు నడపాలని నడపాలని అన్నారు. గంగపురం నాగిరెడ్డిపల్లి గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యం లేకపోవడం అనేక ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆరు గ్యారెంటీల పథకంలో భాగంగా గ్రామాల ప్రజలు ఉచిత బస్సు సౌకర్యానికి నోచుకోవడం లేదని అధికారులు వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. రామగళ్ళ అశోక్. తాడెం రాములు. గ్రామ నాయకులు బంగారం రమేష్. శాంతి కుమార్. సిద్దయ్య. సుదర్శన్.పాండు. వెంకటయ్య. తదితరులు ఉన్నారు

## ప్రజాదరణను చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ విమర్శలు

**ఎర్రబెల్లి దిగజారుడు రాజకీయాలను మానుకోవాలి**

**అర్థరహిత విమర్శలు చేస్తే సహించేది లేదు**

**కాంగ్రెస్ నాయకుల ఫైర్**



**పాలకుర్తి, అక్టోబర్ 20 (జనంసాక్షి) :** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలకు ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దిగజారుడు విమర్శలు చేయిస్తున్నాడని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావులతో కలిసి మాట్లాడుతూ చిల్లర రాజకీయాలకు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు ఒడిగడుచున్నారని మండిపడ్డారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో ప్రజలు ఎన్నుకున్నారని, పదేళ్ల బిఆర్ఎస్ ఆగడాలను అంతమొందించాలనే లక్ష్యంతో పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు గుణపాఠం చెప్పినప్పటికీ మాజీ మత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు లో మార్పు రాలేదని తెలిపారు. రెడ్డిలను విమర్శించడం సహించబోమని హెచ్చరించారు. శవ రాజకీయాలకు ఒడిగడుచున్నారని ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే ఎస్ఎస్సి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు శ్రీకారం చుట్టారని తెలిపారు.

## మాలల మహా పాదయాత్ర కరపత్రం ఆవిష్కరణ



**రాయపర్తి,అక్టోబర్ 20(జనంసాక్షి):** జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడు ఉబ్బని సింహాద్రి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బొల్లం రామ్ కుమార్ ఈనెల 25న జరగబోయే మాలల మహాపాదయాత్ర కరపత్రాన్ని ఆవిష్కరించారు.అనంతరం అయన మాట్లాడుతూ రాజ్యాంగంలో అంటరాని కులాలన్నింటిని కలిపి సమూహంగా చూపుతు సామాజిక కోణంలో ఆర్టికల్ 341లో అంబేద్కర్ రిజర్వేషన్లను పొందుపరిచారు కానీ నేడు ఆర్థిక కోణాన్ని చూపుతూ మనువాదులంతా ఏకమై దళితులని విభజించాలని చూడటం రాజ్యాంగ స్పూర్తికి విరుద్ధమన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు ఉసిల్లఉదయ్ కుమార్,ఉమ్మడి వరంగల్ జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షులు కమూటం వీరస్వామి,జిల్లా యూత్ నాయకులు ఉబ్బనిమధు,మండల యూత్ అధ్యక్షులు ఉబ్బనినవీన్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాల సుభాష్ చందర్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన సింగపూరం ఇందిరా



**జనం సాక్షి అక్టోబర్ 20** రఘునాథపల్లి మండలంలోని ఇబ్రహీం పూర్ గ్రామానికి చెందినకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు లింగాల సుభాష్ చంద్ర రెడ్డి గుండెపో టుతో మరణించగా నేడు రఘునా థపలి మండలం ఇబ్రహీపురం గ్రామంలోని వారి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంతిమయాత్రలో పాల్గొన్న స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఇందిరా మంచి ఆప్తుడు మనల్ని వదిలి వెళ్ళడం చాలా బాధాకరమని అన్నారు.చందర్ రెడ్డి పార్టీకి చేసిన సేవలు గుర్తు చేసుకొని కంటతడి పెట్టారు. మంచి కరుడు కట్టిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడికి ఇలా జరగడం పట్ల జీర్ణించుకోలేక పోయారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు ,నాయకులు, పార్టీ శ్రేణులు, మహిళ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి కళా ఉత్సవ్ 2024 లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ



**జనం సాక్షి,చెన్నారావుపేట**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళా ఉత్సవ్ 2024 కార్యక్రమంలో మండల స్థాయిలో కళా ఉత్సవ్ 2024 వేదిక జల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేజీబీవీ చెన్నారావుపేట విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొనడం జరిగింది. 2డి అండ్ 3డి లో పి.పావని,ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ లో ఎం. అనూష, ఎస్ రశ్మిత,సోలో ఫోక్ డాన్స్ లో డి.ప్రశాంతి,సోలో ఫోక్ సింగింగ్ లో డి అనూష ప్రథమ బహుమతి సాధించి జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట కాంప్లెక్స్ హెచ్ఎం పాపమ్మ, ఉప్పరపల్లి హెచ్ఎం జయ, పాపయ్యపేట హెచ్ఎం ప్రభాకర్, జల్లి ఇన్చార్జి హెచ్ఎం జగన్, పాఠశాల ప్రత్యేక అధికారిని మిట్టపల్లి జ్యోతి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను గైడ్ టీచర్స్ ఏ.తేజస్విని,జె.పల్లవి లను అభినందించడం జరిగింది.

## రైతు భరోసా ఎగవేతపై నిరసన



**బెల్లంపల్లి, అక్టోబర్ 20, (జనంసాక్షి )** వానకాలం ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఇవ్వాల్సిన రైతుభరోసా ఎగవేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ నేడు ఆదివారం బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతు ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చి రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. పచ్చి అబద్దాలు, మోసాలతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేసిందని మండిపడ్డారు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు ఇప్పుడు రైతు భరోసాలోనూ దగా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. లేదంటే ఎక్కడికక్కడ ప్రజాప్రతినిధులను ప్రజలే నిలదీస్తారని హెచ్చరించారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ వదిలేదె లేదని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ మండల కో అప్షన్ సభ్యుడు ఇబ్రహీం, సింగల్ విండో చైర్మన్ మేకల మల్లేష్, వైస్ చైర్మన్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు గడ్డం అశోక్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు రాం సాగర్, బీమరాజుల శ్రీనివాస్, లింగంపల్లి రాజశేఖర్, దుర్గం కృష్ణ స్వామి, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 20 (జనం సాక్షి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో మన క్రీడాకారులు పాల్గొనే విధంగా తెలంగాణ రాష్ట్రంలో క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తుందని క్రీడలను ప్రోత్సహించుటకు ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహిస్తున్న 2024 -25 విద్యా సంవత్సరం అంతర్ కళాశాలల పురుషుల క్రీడా పోటీల లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి , సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేందర్ రెడ్డి మాట్లా డుతూ కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో మంచి క్రీడాకారులను తయారు చేయుటకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఇందుకు కావలసిన ప్రణాళికలు ప్రణాళికలు తయారుచేసి తమకు పంపిస్తే కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి తో మాట్లాడి క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చే విధంగా తగు చర్యలు చేపడతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ కళాశాలలో విద్యతో పాటు క్రీడలను కూడా ప్రోత్సహించుటకు అంతర్ కళాశాలల క్రీడలను నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కేయూ స్పోర్ట్స్ బోర్డు సంచాలకులు ప్రొఫెసర్ వెంకయ్య, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, ఇవి శ్రీనివాస్, ఆర్ట్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ ఆర్. ఆదిరెడ్డి, డాక్టర్ గిరి ప్రసాద్, హెల్త్ సెంటర్ నిర్వాహకులు సలీం, ప్రవీణ్, రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాల్ బ్యాడ్మింటన్, లో మొదటి బహుమతి వాగ్దేవి కళాశాలకు, రెండవ బహుమతి సీకేఎం కళాశాలకు, కోకో విన్నర్స్ కేయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల, రన్నర్స్ కేడీసీ, సాఫ్ట్బాల్ విన్నర్స్ ఆర్ట్స్ కళాశాల, రన్నర్స్, వాగ్దేవి ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ట్రోఫీలను అందజేశారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమే



**నెరడిగొండ అక్టోబర్20(జనంసాక్షి):**ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఉద్యోగరీత్యా పదవి విరమణ పొందడం సహజమేనని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు.ఆదివారం రోజున మండల కేంద్రానికి చెందిన పట్టేపు లింగన్న పోలీస్ హెడ్ కానిస్టేబుల్ పదవి విరమణ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆడే గజేందర్ హాజర య్యారు. వారినీ శాలువాతో సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఉద్యోగి పదవి కాలం పూర్తి చేసి పదవి విరమణ పొందడం సహజమేనని అన్నారు.పోలీసు ఉద్యోగం బాధ్యతాయుతంగా జిల్లా పోలీస్ శాఖలో ఎన్నో సేవలందించిన పట్టెపు లింగన్న సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంతరావు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్



**చెన్నూర్, అక్టోబర్20 (జనం సాక్షి)** నియోజకవర్గంలోని కోటపల్లి మండలంలో బిఆర్ఎస్ నాయకులు రైతుకు రైతుబంధు సహాయం అందించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేసి ధర్నా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు రైతన్నలకు మద్దతుగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడం లేదని ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలోకి జమ చేయాలని లేదంటే బి ఆర్ఎస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మండల నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ డిమాండ్ చేశారు. రైతులు పెట్టుబడి సహాయం కోసం వానాకాలం సీజన్ మొత్తం కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూశారని సీజన్ పూర్తయ్యాక రైతు భరోసా ఇవ్వడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం తేల్చి చెప్పి రైతన్నల కడుపు కొట్టారని తద్వారా రైతు భరోసా ఎగవేతకు కుట్రలు చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ఎమ్మెల్యే డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి



**చెన్నూర్, అక్టోబర్ 20 (జనం సాక్షి)** నియోజకవర్గం లోని జైపూర్ మండలంలో ఎల్ కంటి, పెగడపల్లి, గంగిపల్లి ,శెట్టిపల్లి, కుందారం గ్రామాల్లో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీలకు ఒక కోటి 27 లక్షల నిధులతో పనులకు ఎమ్మెల్యే డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి శంకు స్థాపన చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి( కాక) విగ్రహా ల ప్రతిష్ట కొరకు భూమి పూజ కార్యక్రమం లో కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## బాల పురస్కార్ అవార్డు గ్రహీతను అభినందించిన సిపి



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 20 (జనం సాక్షి)** ఇటీవల రాష్ట్రపతి చేతుల మీదు గా బాల పురస్కార్ అవార్డును అందుకున్న కూచిపూడి నాట్య కళాకారుణి చిరంజీవి పెండ్యాల లక్ష్మీ ప్రియను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పుష్పాగుచ్ఛాలను అందజేసి అభినందలు తెలియజేసారు. రాకేష్ కుమార్, సాయి లత దంపతుల కుమార్తె లక్ష్మీ ప్రియ ప్రముఖ కూచిపూడి నాట్య గురువు వద్ద సుధీర్ కూచిపూడి డాన్స్ లో శిక్షణ పొంది గత సంవత్సరం జాతీయ స్థాయిలో నిర్వహించిన కళోత్సవ్ పోటీల్లో లక్ష్మీ ప్రియ అన్ని విభాగాల్లో ప్రథమంగా నిలవడంతో బాల పురస్కార్ అవార్డుకు ఎంపికైయింది. ఈ అవార్డును లక్ష్మీ ప్రియ ఇటీవల భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల అవార్డును అందుకోవడమే కాకుండా లక్ష్మీ ప్రియను భారత ప్రధాని నరేంద్ర మోడీ రెండు పర్యాయలు అభినంది ంచారు. బాల పురస్కార్ అవార్డును అందుకున్న లక్ష్మీ ప్రియ విశ్రాంతి పోలీస్ అధికారి ఏసీపీ గంధం మనోహర్ మను మరాలు కావడం విశేషం.

# రైతుభరోసాపై మాటతప్పిన ప్రభుత్వం తీరుపై భగ్గుమన్న రైతులు



నేరడిగొండ అక్టోబర్20(జనంసాక్షి):కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు,పూర్తి రైతు రుణమాఫీ చేయకుండా రైతు ద్రోహి రేవంత్ ప్రభుత్వం రైతులకు మొండిచేయి చూపిందని మండల మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ అన్నారు.ఆదివారం రోజున మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు రాస్తారోకో నిర్వించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ మాట్లాడుతూ రైతులకు వానకాలం పంటకు రైతుభరోసా లేదని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చావుకబారు మాటల ప్రకటనపై నిరసన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చి తప్పిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రైతుబంధు (రైతుభరోసా) రెట్టింపు చేసి ఇస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చాక రైతులకు మొండిచేయి చూపిందని అన్నారు. రైతులకు రైతు బందు వేయకుండా రైతు రుణమాఫీ చేయకుండా రైతులని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వనికి రైతుల తరుపున హెచ్చరిస్తు,రైతులకు రైతు భరోసా ఇవ్వకుంటే రైతులతో కలిసి మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జహిర్ రవీందర్ రెడ్డి ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి మండల కన్వీనర్ శివ రెడ్డి మాజీ ప్యాక్స్ ఛైర్మెన్ నానక్ సింగ్ మాజీ ఎంపీటీసీ పండరీ ప్రతాప్ సింగ్ మాజీ సర్పంచ్లు నాయకులు కుంట కిరణ్ రెడ్డి సరిచంద్ సురేందర్ రాథోడ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా హామీ ఎగవేతపై భారాస ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



మంగపేట అక్టోబర్20(జనంసాక్షి)కాంగ్రెస్ ప్రభుత్వం రబీ పంట నుంచి రైతు భరోసా 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి తీరా వానాకాలంలో రైతు భరోసాను ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలకు చేపట్టాలని పిలుపు ఇవ్వగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ రావు, ములుగు జిల్లా నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని గంపోనిగూడెం 163 జాతీయ రహదారి గ్రోమోర్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో రైతు భరోసా ఎగవేతపై నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కుడుముల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మోసంతో కాంగ్రెస్ ప్రభుత్వం కాల యాపన చేస్తుందని వచ్చే రవి నుంచి రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేయడం అన్యాయమని రైతు భరోసా పేరుతో కేబినెట్ సబ్ కమిటీ,కొత్త గైడ్ లెన్స్ అంటూ డ్రామా చేస్తున్నారన్నారు. అదేవిధంగా వృద్ధులకు 4వేలు,వికలాంగులకు 6 వేలు పెన్షన్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు కూడా హామీను నెరవేర్చలేదు.అలాగే కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, నిరుద్యోగ భృతి, రైతులు పండించిన ధాన్యముకు కింటాకు 500 రూపాయల బోనస్ వంటి హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో ప్రజల చేత శిక్ష తప్పదని వార న్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, రైతు సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ ,జిల్లా సీనియర్ నాయకులు తాటి కృష్ణ, రైతు సహకార సంఘం వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోరం సంతోష్,మాజీ మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్, మండల నాయకులు, చిట్టీమల్ల సమ్మయ్య,నూతలకంటి ముకుందం, గాదె శ్రీనివాస్ చారి,చల్లగురుగుల తిరుపతి ,ఎస్టి సెల్ మండల అధ్యక్షులు తోలెం నర్సింహరావు, రైతు సహకార సంఘం డైరెక్టర్, అచ్చ సత్యనారాయణ, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి,మండల యూత్ నాయకులు పిల్లలమర్రి వేణు, ముప్పారాపు సందీప్, కెక్కం జగదీష్,పూజారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల అక్టోబర్ 20 (జనం సాక్షి):-కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.దామెర మండలం దుర్గంపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చిల్ల తిరుపతి గత జూన్ నెలలో ప్రమాదవశాత్తు అకాల మరణ చెందడం జరిగింది.వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరు చేయించిన రెండు లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కును ఆదివారం ఉదయం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని వారి నివాసంలో తిరుపతి కుటుంబసభ్యులకు అందచేశారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కృషిచేస్తున్న కార్యకర్తలు అకాల మరణం చెందితే ఆ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకే కేసీఆర్ ప్రతి కార్యకర్తకు ప్రమాద భీమా చేపించడం జరిగిందని అన్నారు.పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు ప్రారంభించిన గంటె ఉపేందర్ యాదవ్

స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 20, ( జనం సాక్షి ) : చిల్పూర్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం బిజెపి పార్టీ చిల్పూర్ మండలఅధ్యక్షుడు గంటె ఉపేందర్ యాదవ్ ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వ నమోదు చేప ట్టడం జరుగుతుందని అన్నారు.బిజెపి పార్టీ బలో పేత మే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు .రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో బిజెపి పార్టీ తరఫున అత్యధిక సీట్లు గెలుచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తామ ని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాల్నే శ్రీనివాస్ గౌడ్, బిజెపి చిల్పూర్ మండలఅధ్యక్షుడు మం డల ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్రీనివాస్,గణేష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# మాటలు తప్ప చేతలు లేవు

## రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి**

**జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకుల నిరసన**



నల్లబెల్లి అక్టోబర్ 20 (జనంసాక్షి):కాంగ్రెస్ ప్రభుత్వానివి మాటలు తప్ప చేతలు కావని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి విమర్శించారు. రైతు భరోసాను రైతులకు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసినందుకు గాను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు సారంగపాణి ఆధ్వర్యంలో మండలంలోని నల్లబెల్లి క్రాస్ జాతీయ రహదారిపై ఆదివారం బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నమ్మించి మోసం చేసిందన్నారు. పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాలో ఏటా రూ. 15 వేలు ఎస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పారని మండిపడ్డారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని అందుకు రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులకు అండగా ఉంటూ రైతు భరోసా ఇచ్చేవరకు పోరాడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, మండల నాయకులు రాజేశ్వరరావు, రాజారాం, కోటిలింగా చారి, మోహన్ రెడ్డి, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు



రఘునాథపల్లి జనం సాక్షి అక్టోబర్ద 20 రఘునాథపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎగవేత పై రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరుకు మరియు ఎకరానికి 15 వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ తీరుకు బీ ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది..ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బానోత్ శారద జిల్లా యువజన నాయకులు గూడ కిరణ్ కావాట్టి రాజయ్య, మాటూరి భరత్ కుమార్ గౌడ్, రసమల్ల కొమురయ్య,రేస్ కుమార్ యాదవ్, రఘు,మండల నాయకులు ఎండి రంజాన్,కందుకూరి రాజు, దవారా రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పలయ్య, యాకన్న ,అక్రమ్, కుర్చపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మంచాల రాజయ్య, సాధం కుమార్, శివాజీ నగర్, గ్రామ శాఖ ఇంగ్లీ నరసింహారావు, పెద్దగోని రాజు, ఎడ్ల శ్రీకాంత్ ,గుగులోతు రాజు, గుగులోత్ ఈశ్వర్,చెరుకు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# భక్తులతో కిటకిటలాడిన మల్లూరు క్షేత్రం



మంగపేట అక్టోబర్20 (జనం సాక్షి)స్వయంభు క్షేత్రముగా పేరుగాంచిన మల్లూరు శ్రీ హేమా చల లక్ష్మీనరసిం హస్వామి ఆలయానికి ఆదివారం సెలవుదినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు .వరంగల్,ఖమ్మం, హైదరాబాద్ ,విజయవాడ వంటి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిట లాడాయి..ముందుగా భక్తులు ఆదిలక్ష్మి,చెంచులక్ష్మి జలపాతాల వద్ద పుణ్య స్నానాలు ఆచరించి అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు, ఆశీర్వాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఏడునూతుల ఈశ్వర్ చందురామానుజన్,కారంపూడి పవన్ కుమారాచార్యులు ఆలయ సిబ్బంది అజయ్, గణేష్,నవీన్,లక్ష్మీనారాయణ,శేషు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 20 (జనం సాక్షి)** శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకు దామని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. రేపటి నుండి అక్టోబర్ 31 తేదీన పోలీస్ అమరవీరుల స్మరించుకుంటూ పోలీస్ ఫ్లాగ్ డేను నిర్వహిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రకటించారు. ఈ పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకొని తోలిరోజైన రేపు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినంనిర్వహించబడుతుందని. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద వివిధ సంఘటనల్లో నక్సలైట్ల చేతుల్లో అమరులైన పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించడంతో పాటు శోక్ శ్రస్త్ర పరేడ్ నిర్వహించబడుతందని, ఈ కార్యక్రమములో కమిషనరేట్ పరిధిలోని ప్రభుత్వ అధికారులు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు హాజరయి అమరవీరులకు నివాళులు అర్పించడం జరుగుతుందని. అనంతరం పోలీస్ కమిషనరేట్ కమిషరేట్ కార్యాలయము నుండి అశోక్ జంక్షన్ వరకు పోలీస్ కవాతు. నిర్వహించబడుతుంది. ఈ కవాతు వివిధ విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొంటారు. పోలీస్ ఫ్లాగ్ డేను సందర్భంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ రక్తదాన శిబిరాలను హన్మకొండ, 22 కాజీపేట 23 వరంగల్, 24మామనూర్, డివిజన్ల పరిధిలో రక్తదానం శిబిరాన్ని నిర్వహిస్తుండగా 21వతేదీన నిర్వహిస్తుండగా,25వ తేది, పోలీస్ కమిషనరేట్ కార్యాలయము, జనగాం డివిజన్ పరిధిలో 26న వర్ధన్నపేట,27స్టేషన్ ఘన్పూర్ డివిజన్ల పరిధిలో 28 నర్సంపేట, 29 పరకాల తేదిన న పర్కాల.. నర్సంపేట డివిజన్ల పరిధిలో యం. జి. యం స్థానిక రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అదే విధంగా ఎనిమిదవ తరగతి నుండి ఇంటర్ చదువు చున్న విద్యార్థిని, విద్యార్థులకు "విచక్షణతో కూడిన సెల్ వినియోగం" అలాగే డిగ్రీ ఆపై చదువులు చదువుచున్న యువతీ, యువకులకు " తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర" అనే అంశంపై తెలుగు, ఇంగ్లీష్, ఉర్దు భాషల్లో వ్యాసరచన పోటీలను నిర్వహించబడుతుంది. ఔత్సాహిక ఫోటో గ్రాఫర్లకు కమ్యూనిటీ పోలీసింగ్, అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన మరియు ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవలతో పాటు ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి ఫోటో గ్రఫీ పోటీలను నిర్వహింబచడుతుందని. ఈ పోటీల్లో పాల్గొనదలచిన ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు గత సంవత్సరం అనగా 2022 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం 2023, అక్టోబర్ 24వ తేదీ మధ్యకాలంతో తీసిన మూడు ఫోటోలు. ఉత్తమంగా వ్రాసిన మూడు వ్యాసాలకు మూడు భాషల్లో జిల్లాల వారిగా బహుమతులు ప్రధానం చేయబడును. పోలీసుల పనితీరుతో పాటు పోలీసులు వినియోగించే ఆయుధాలపై విధ్యార్థులకు అవగాహన కల్పించడం కోసం ఆన్లైన్ ద్వారా పోలీస్ ఓపెన్ హౌజ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్ బ్యాండ్ అధ్వర్యంలో ట్రై సిటీ పరిధిలో వివిధ జంక్షన్లలో పోలీస్ అమరవీరులను స్మరిస్తూ ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయడంతో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ జాగృతి కళాబృందం సభ్యులచే వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక ప్రత్యేక పదర్శనలు నిర్వహిస్తారని. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు నిర్వహిస్తున్న పోలీస్ కమిషనరేట్ తెలియజేసారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయి పోలీస్ అమరవీరుల కుటుంబాలకు బాసటగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు.

# రాస్తారోకో నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు



**కడెం: అక్టోబర్ 20 (జనం సాక్షి)** రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసాను ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరుకు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆదేశానుసారం ఆదివారం రోజు కడెం మండలంలోని నచ్చన్ఎల్లాపూర్ వద్ద ప్రధాన రహదారిపై బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పలువురు మాట్లాడుతూ... రైతులను నట్టేట ముంచేస్తూ రైతు భరోసాను ముంచేసిందని కేసీఆర్ గారు చెప్పినట్లే రైతుబంధుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాం రాం చెప్పేశారని రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా అన్యాయం చేస్తుందని రైతు భరోసా విధివిధానాలకు మొత్తం రైతుబంధును శాశ్వతంగా ఎత్తేసే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే ఈ ఏడాది వర్షాకాలం పంటకు రైతు భరోసాను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టారని అధికారంలోకి రావడానికి రైతన్నలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందన్నారు. రైతన్నలకు రైతు భరోసా సహా ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేసేదాకా ప్రజాక్షేత్రంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని నాయకులు అన్నారు...ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కానూరి సతీష్,కుమ్మరి రంజిత్,కమ్మల స్వామి,పల్లె మల్లారెడ్డి,కసుల రాజేష్,కలకుంట్ల నరేష్,మాదాసు పెద్దోళ్ల నర్సయ్య, మాదాసు రాజేష్,పార్టీ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు గ్రామ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన తోటకూర శ్రీనివాస్



**పెద్దవంగర అక్టోబర్ 20(జనం సాక్షి )** గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలో అవుతాపురం గ్రామానికి చెందిన చింత మల్లయ్య(75) ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మ కార్యక్రమంనికి తోటకూరి శ్రీనివాస్,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం బ్యాగ్ అందజేశారు. వారి వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన రవి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కాసోజు సోమాచారి, మధు గోపాల్,కోట సురేష్,భాను,చింత వెంకట సోములు,చింత కర్ణాకర్, చింత భాస్కర్,ఆలేటి సోమలు,చింత సోమయ్య,చింత ఐలయ్య, గాదెరాజు వెంకటేష్,గాదెరాజు రోహిత్,పాల బిందెల సంపత్, పగిడిపాల మల్లయ్య,ఎండి యాకూబ్, తదితరులు పాల్గొన్నారు

## పూటకో మాటతో రైతన్నను మోసం

**బచ్చన్నపేట ( జనం సాక్షి)** రైతు భరోసా విషయంలో పూటకో మాటతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని బి ఆర్ ఎస్ నాయకులు అన్నారు. ఆదివారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరుకు నిరసనగా బచ్చన్నపేట మండల కేంద్రంలో' ధర్నా నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ రైతు భరోసా ప్రస్తుతం ఖరీఫ్ కు ఇవ్వలేదని దీన్నిబట్టి చూస్తే ప్రభుత్వం దివాలా తీసింది అని అర్థమవుతున్న అన్నారు. మండల పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి ,మాజీ ప్రజా ప్రతినిధులు. బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ,అన్ని గ్రామాల అధ్యక్షులు, సోషల్ మీడియా అధ్యక్షులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, ఆయాగ్రామ వార్డ్ నెంబర్లు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న జనగామ డిసిపి



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 20, ( జనం సాక్షి ) :**చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామివారిని ఆదివారము జనగామజిల్లా డిసిపి రాజమహేంద్ర నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామీవారిని దర్శించుకుని మొక్కు లు చెల్లించుకున్నారు. డిసిపికి అర్చకులు స్వామివారి శేష వస్త్రము ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో చిల్పూరు ఎస్సై కె నవీన్ కుమార్. ఆలయ ఈవో ఎస్ మోహన్ బాబు, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ కె మోహన్,ప్రధాన అర్చకులు బ్రాహ్మణపెల్లి రవీందర్ శర్మ,అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచా ర్యులు,ఆలయ సిబ్బంది వీరన్న, విశాల్,గాదె రాజశేఖ ర్, కృష్ణ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రోడ్డు మధ్యలో గుంత

## రహదారిపై వెళ్లాలంటే జకుతున్న వాహనదారులు



**మహదేవపూర్అక్టోబర్20(జనం సాక్షి)** .మహదేవపూర్ నుంచి బెగూలుర్ కోం గల వాగు దాటిన తర్వాత సూరారం రైస్ మిల్లు ప్రధాన రహదారి రోడ్డుకు మధ్యలో పెద్దగుంత పడడంతో అంబటిపల్లి పలిమెల పంకేన.నీలంపల్లి ముకునూరు .నుండి మహదేవపూర్ మండల కేంద్రాన్ని రాత్రింబవళ్లు వచ్చే వాహన ప్రయాణికులకు నడిరోడ్డు మీద గుంత ఏర్పడడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటాయని ఎప్పుడు ఏమి జరుగుతుందో వాహ నాల ప్రయాణికులు ప్రయాణం చేయడానికి భయాందోళన చెందుతున్నామని ఆ గ్రామాల్లో ప్రజలు అనుకుంటున్నారు. వెంటనే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ప్రమాదముగా మారిన రోడ్డును గుంతను పూడ్చి ఆయా గ్రామాల ప్రజలు కోరినారు.

# ఇండస్ వ్యాలీ సీడ్స్ రైతు క్షేత్ర పర్యటన

## జ్యోతి వరి తో అధిక దిగుబడి..కంపెనీ ప్రతినిది అల్లంనేని వాస్



**కొత్తగూడ అక్టోబర్ 20 జనంసాక్షి:**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లక్ష్మీపురం గ్రామంలో ఇండస్ వ్యాలీ సీడ్స్ హైబ్రిడ్ వరి రకం జ్యోతి రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించగా పలు గ్రామాలైన దుర్గారాం,లక్ష్మి పురం,గుండ్రపల్లి లడాయి గడ్డ, మైలారం,గ్రామాల నుండి దాదాపు 450 మందికి పైగా రైతులు జ్యోతి వరి వంగడం ప్రదర్శనలో పాల్గొని వీక్షించడం జరిగింది.జ్యోతి వరి రకం సాగు చేసిన రైతు మట్ట పల్లి రాజు మాట్లాడుతూ ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వరి రకం జ్యోతి సీడ్స్ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను తట్టుకొని మంచిగా ఏపుగా పెరిగి వైరస్ లను తట్టుకొని గొలుసు భారీగా వస్తుంది.వర్ష ప్రభావానికి పడిపోకుండా ఉంటుంది.ముఖ్యంగా అన్ని రకాల తెగులను తట్టుకొని దిగుబడినిస్తుందని రైతు తెలిపారు.సుమారు ఎకరానికి 45 బస్తాలు దిగుబడి వస్తుందని తెలిపారు.జ్యోతి వరి రకం ను చూసిన రైతులు రైతులు చాలా సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇండస్ వ్యాలీ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి అల్లంనేని వాసు,ఓం శ్రీ ముసలమ్మ ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్.సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ జంగాల వినయ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## మార్కండేయ కాలనీ డెవలప్మెంట్ సొసైటీకు దీపపు కుందులను బహుకరించిన డాక్టర్ ఎడ్ల రమేష్



**నర్సంపేట అక్టోబర్ 19 (జనం సాక్షి)** నర్సంపేట పట్టణంలోని సంగీత పిల్లల హాస్పిటల్ డాక్టర్ ఎడ్ల రమేష్ మార్కండేయ కాలనీ డెవలప్మెంట్ కమిటీ బాధ్యులకు దీపపు కుందులను వితరణ చేశారు. మార్కండేయ కాలనీ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. త్వరలో డాక్టర్ల ద్వారా నూతనంగా నిర్మించే కాలనీ కార్యాలయానికి సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు పెండెం శివానంద్, జడల శ్రీనివాస్, బాల్నే సుభాష్ కూరపాటి మాణిక్యరావు,జడల రాహుల్ పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే బిఆర్ఎస్ ఆరోపణలు

### మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి



**పరకాలఅక్టోబర్20(జనం సాక్షి):** -రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు భరోసాను ఇస్తుందని మాజీ ఎమ్మెల్యే మోలుగూరి బిక్షపతి తెలిపారు. ఆదివారం రోజున పరకాల పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ పరకాల మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డిలతో కలిసి మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు రైతుల పేరు చెప్పి ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం పాకలాడుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వం సాగు చేయని భూములకు, గుట్టలకు ,రియల్ ఎస్టేట్ వ్యాపారులకు రైతుబంధు నిధులను రాష్ట్ర ఖజానా నుంచి దోచిపెట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిజమైన రైతులకు లబ్ధి చే కురాలని ఉద్దేశంతో కమిటీ నియమించిందని ఆ నివేదిక రాగానే కచ్చితంగా రైతు భరోసా నిధులను రైతులకు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. రైతులకు ఏకకాలంలో ప్రభుత్వం రుణమాఫీ చేసినందున దీన్ని ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. గత పది సంవత్సరాల లో ఏనాడు రైతుల గురించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచించిన పాపాన పోలేదని రుణమాఫీ పేరు చెప్పి రెండవసారి అధికారంలోకి వచ్చి%శీ%దని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతుల రుణాలను మాఫీ చేసిందని, ఈ సీజన్ నుండే సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ ప్రకటించింది అని తెలిపారు. దేశంలో రైతుల గురించి ఆలోచించే పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. రైతుల కోసం పంటల బీమా పథకంలో ప్రీమియం రైతుల తరపున ప్రభుత్వమే కడుతుందని పంట నష్టపోయిన రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ ,మడికొండ సంపత్ ,మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి ,సీనియర్ కాంగ్రెస్ సభ్యులు చిన్నాలకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సముద్రాల గౌడ సంఘం అధ్యక్షుడిగా వీరగోని నారాయణ



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 20 , ( జనం సాక్షి ) :** మండలంలోని సముద్రాల గ్రామ కల్లుగీత కార్మిక గౌడ సంఘం అధ్యక్ష ఎన్నికకు ఎట్టకేలకు ఎన్నికలు జరిగా యి.ఆదివారం రోజున జరిగిన గౌడ సంఘం ఎన్నికల లో అధ్యక్షుడిగా వీరగొని నారాయణ గౌడ్, ఉపాధ్యక్షు నిగా సముద్రాల యాదగిరి గౌడ్, సభ్యు లు గా కన్న రాజు గౌడ్, వీరగోని నవీన్ గౌడ్, రాజు తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నారాయణ గౌడ్ మాట్లాడుతూ తనఎన్నికకు సహకరించిన గౌడసంఘం సభ్యులకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భం గా నూతనంగా ఎన్నుకోబడిన గౌడ సంఘం కమిటీని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కుల కిరణ్ సన్మానించి,అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫు న గీత కార్మిక సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తాన ని పేర్కొన్నారు.

## ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో బాదం ప్రవీణ్ కు ఘన సన్మానం



**ములుగు ప్రతినిధి,అక్టోబర్ 20 (జనంసాక్షి).** ఆత్మకూర్ మండ లం గూడెపాడ్ లోని ఎన్ఎస్ ఆర్ హోటల్ లో ఆదివారం ములుగు జిల్లా ధర్మ జాగరణ సమితి అధ్యక్షులు గంధ్రకోట కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సభ్యులు ఇటీవల నూతనంగా ఎన్నికైన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్బంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం ములుగు లో శ్రమించే ధర్మజాగరణ సమితి అధ్యక్షులు కుమార్ తో పాటు సభ్యులు సన్మానం చేయటం సంతోషం గా ఉందని అన్నారు. అలాగే తనపై నమ్మకం తో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గా అవకాశం కల్పించిన నాతోటి రైస్ మిల్లర్స్ కి సైతం ఆయన ఈ సందర్బంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ధర్మ జాగరణ సమితి సభ్యులు డాక్టర్ సుతారి సతీష్ కుమార్ వాంకుడోత్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతూ పట్టుబడిన బి ఆర్ఎస్ పార్టీ బిజెపి ముఖ్య నాయకులు

**నర్సంపేట అక్టోబర్ 19 (జనం సాక్షి)** నర్సంపేట పట్టణంలో ఆదివారం రోజున పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి భర్త కోమండ్ల గోపాల్ రెడ్డి, ముతోజిపేట మాజీ సర్పంచ్ గోలి శ్రీనివాసరెడ్డి, బీజేపీ పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు మరికొంతమంది పేకాట ఆడుతుండగా పట్టుకున్నట్లు సిఐ రమణమూర్తి తెలియజేశారు. వీరి వద్ద నుంచి సుమారుగా 33, 000 నగదు స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ బంధు ప్రకటించాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకోవాలి



**పర్వతగిరి అక్టోబర్ 20 (జనం సాక్షి)** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు రజని కాంత్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యమ బంధును ప్రకటించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు నందగిరి రజిని డీమాండ్ చేశారు.పర్వతగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ సమావేశానికి ముఖ్య అతిధిగా తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడు రజినికాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు ఎదుర్కొన్న సమస్యలు అడిగి తెలుసుకొని అనంతరం మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించి ప్రభుత్వం తరహాలో ప్రతి నెల ఉద్యమకారుడుకి 25 వేల రూపాయలు పెన్షన్ అందజేయాలని కోరారు.అదేవిదంగా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఉచిత రైలు, బస్సు సౌకర్యాలు కల్పించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవం, సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ పాటుపడుతుందని తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు, జిల్లా అధ్యక్షులు నందగిరి రజనీకాంత్, వరంగల్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు నల్ల వంటలక్క, నియోజకవర్గ కన్వీనర్ చిలువేరు రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రజిరు,జిల్లా కార్యదర్శి అల్లి యాదగిరి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్వరం వేణు,మండల అధ్యక్షులు చల్లా వెంకన్న కోశాధికారి గరుకు రాజు సహాయ కార్యదర్శి గోల్లపెల్లి హరికృష్ణ ఎండీ గబ్బర్ కత్తుల శ్రీనివాస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అగ్నిప్రమాదం



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్20,జనంసాక్షి,,** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆదివారం మధ్యాహ్నం12గంటల సమయం లో షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం ఆసుపత్రిలో రెండవ అంతస్తులో ఆరోగ్య శ్రీవార్డు తోపాటు,రక్త పరిక్ష నమూనాకేంద్రం,వార్డుల్లో రోగులు సైతం ఉన్నారు, ఒక్కసారిగా పొగలు కమ్ముకోవడం తో రోగులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వైద్య సిబ్బంది వెంటనే అప్రమత్తమై రోగులను సురక్షితంగా కింద ఉన్న మరోవార్డుకు తరలించారు. అగ్నిమాపక సిబ్బంది కిసమాచారం అందగానే సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు.ఈప్రమాదంలో వార్డుల్లో ఫర్నీచర్, రోగులకు సంబంధించిన ఫైల్స్ పూర్తిగా దగ్ధం అయ్యాయి.వైద్య సిబ్బంది తొందరగా స్పందించడంతో ఎలాంటి ప్రాణనష్టం పెనుప్రమాదంనుండితప్పినట్లువైద్యాధికారులుఊపిరిపీల్చుకున్నారు..

## మృతునికి నివాళులు అర్పించి ఆర్థిక సహాయం చేసిన ఆర్టీసీ సిబ్బంది

**పర్వతగిరి అక్టోబర్ 20 (జనం సాక్షి)** పర్వతగిరి మండల కేంద్రంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన ఆర్టీసీ మెకానిక్ మ ల్యాల రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు .వారి కుటుంబానికి తొర్రూరు ఆర్టీసి డిపో అధి కారులు వడ్లకొండలో మృతి దేహానికి నివాళులర్పించి కుటు ంబ సభ్యులను ఓదార్చారు .అనంతరం కుటుంబ సభ్యులకు దాన సంస్కారాల కింద 20,000 ఆర్థిక సహాయాన్ని డిపో ఎం ఎఫ్ విజయకుమార్ ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ ఎఫ్ సమద్ ఎల్.హెచ్ గోపాల్ రెడ్డి మెకానికులు రత్నాకర చారి భరత్ బిఆర్ కుమార్ శీను మంగీలాలతోపాటు శ్రామికులు తదితరులు పాల్గొన్నారు

## విలేఖరిపై దాడి అమానుషం

### టీయూడబ్ల్యూజె జిల్లా కోశాధికారి కుమార్ యాదవ్

**మల్హార్, అక్టోబర్ 20(జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో గురువారం రాత్రి విలేఖరి నిట్టా సుదర్శన్ పై దుండగులు మారణాయధాలతో దాడి చేయడం అమానుషమని,అట్టి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా టియుడబ్ల్యూజె (ఐజేయు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు సుదర్శన్ పై దాడిని నిరసిస్తూ, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు .జర్నలిస్టుల రక్షణ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల తీసుకొచ్చిన ప లు చట్టాలను చోటుచేసు కున్నప్పుడు అమలు చేయాలని కోరారు.

## నరసింహా స్వామి ఆలయంలో గుర్తు తెలియని దుండగులు చోరీ



**భైంసా అక్టోబర్ 20 జనం సాక్షి** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని నరసింహ నగర్ లో గల నరసింహ స్వామి ఆల యంలో గుర్తు తెలి యని దుండగులు చోరికి పాల్పడ్డారు. ఆలయ అర్చకులు, స్థానికులు పేర్కొన్న వివరాలు ప్రకారం స్వామివారి మూడున్నర తులాల వెండి మకరతోరణం, 29 తులాల వెండి కిరీటం, ఆలయంలో గల హుండి క్రింది భాగంలో చిన్నపాటి రంధ్రం చేసి డబ్బులు సైతం తీశారని పేర్కొన్నారు. మొదట చూసిన సానికులు పోలీసులకు సమాచారం పోలీసులుసంఘటనాస్థలానికి చేరుకొని దర్యాప్తును ప్రారంభించారు.

## తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షునిగా ఎనగందుల శ్యాంసుందర్



రాయపర్తి,అక్టోబర్ 20(జనంసాక్షి): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షునిగా ఎనగందుల శ్యాంసుందర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు నందగిరి రంజిత్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి ,వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు వంటలక్క,రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబారి సమ్మా రావు,మండలంలోని ఉద్యమకారులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఎగవేతపై బిఆర్ఎస్ పార్టీ ధర్నా



**పరకాల అక్టోబర్ 20 (జనం సాక్షి):** -భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రసిడెంట్ గౌరవ కల్వకుంట్ల తారకరామారావు పిలుపు మేరకు ఆదివారం రోజున పరకాల పట్టణంలోని బస్టాండ్ కూడలి వద్ద బీఆర్ఎస్ పార్టీ ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ వర్షాకాలంలో ఇవ్వవలసిన రైతు భరోసాను ఎన్నికల హామీల్లో 15000 ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసి చేసినందుకు నిరసనగా ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో అడ్డుకుంటామని ,రైతుల కోసం ఎంత దూరమైనా వెళ్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. కాంగ్రెస్ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి ,టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యకర్తలు పాల్గొన్నారు.